# 8

# యేసు ఎందుకు మరణించాడు?

యేసు ఎలా మరణించాడో అన్నదానికి జవాబు మనం అన్వేషించక మునుపు మరొక ముఖ్యమైన ప్రశ్నను మనం వేసుకోవాలి: *ఎందుకు* ఆయన మరణించాడు? యిలా భయంకరమైన మరణాన్ని దానికనుగుణంగా ఎదుర్కొనే అనేక శ్రమలు పడడానికి గల పరిస్థితులను ఆయన ఎందుకు కొనితెచ్చుకున్నాడు? ఆ శిక్ష పడటానికి ఆయన ఏమైన చేశాడా? యేసు శిక్షకు ఏదైనా నిందను నిర్ధారించాలా - ఈ సందర్భంలో, ఎవరిని నిందించాలి?

ఈ ప్రశ్నకు జవాబు చెప్పకముందు దీన్ని మనం రెండు కోణాలనుంచి ఆలోచించాలి: చరిత్రాత్మకమైనది, వేదాంతపరమైనది. ఆయన మరణాన్ని కొనితెచ్చిన చరిత్రాత్మక పరిస్థితులు ఏమిటి? తర్వాత ఆయన (ఆయన తనకై తానే చెప్పిన రీతిగా; లూకా 9:22; 24:45-47)? "మరణించడానికి" వేదాంతపరమైన కారణాలు ఏమిటి? ఆయన మరణం దేన్ని సాదించింది?

### యేసు మరణానికి గల చారిత్రాత్మక కారణాలు

**మానవ రూపకల్పనలైన యూదా ఆచార వ్యవహారాలను ఆయన ఉపేక్షించాడు**

యేసు మరణానికి దారి తీసిన చారిత్రాత్మక కారణాలను గమనిద్దాం. మార్కు 3:1-6లో ఈ విధంగా ఉంది, యేసు తన ప్రారంభ గలిలయ పరిచర్య సమయంలో అనేక మతాధికారులపై ప్రశ్నల వర్షం కురిపించి విస్మయం పరిచాడు. వాటికి జవాబు చెప్పుటకు వారి పరిజ్ఞానం సరిపోదు. ఒక సబ్బాతు దినాన సునగోగులో ఎండిపోయిన చెయ్యిగల వ్యక్తిని యేసు కనుగొన్నాడు. ఆ సమయంలో అక్కడున్న మత నాయకులు అతని సంగతి పట్టించుకోక పోగ యేసు సబ్బాతు ఆచారాన్ని "ఉల్లంఘిస్తూ" అతన్ని స్వస్థపరుస్తాడేమోనని చూద్దామంటూ గురిపెట్టుకుని కూర్చునివున్నారు. ఆ సందర్భంలో యేసు అతనిని సజీవ ఉదాహరణగా వారి ముందు నిలువబెట్టి ఇతని స్వస్థతపరచి సబ్బాతు ఆచారాన్ని ఉల్లంఘించటం తప్పా? ఒక ప్రాణాన్ని కాపాడాలా? లేదా ఒక ప్రాణాన్ని తీయాలా? ఏది ముఖ్యం అంటూ వారిని ప్రశ్నించాడు. అయితే వారి హృదయాలను కఠినపర్చుకున్నారని బయటికి కనపర్చకుండా మరియు సబ్బాతు ఆచారాన్ని ఉల్లంఘించటం కాదంటు వారు మౌనంగా నిలబడివున్నారు. యేసు వారి కఠిన హృదయాలకు ఎంతో కలత చెందాడు. ఆ వ్యక్తిని స్వస్థపరిచాడు, ఇది పరిసయ్యులను ఎంతో కోపోద్రేగులను చేసింది. మార్కు 3:6లో, "పరిసయ్యులు వెలుపలికి పోయి వెంటనే హేరోదీయులతో కలిసికొని, ఆయన నేలాగు సంహరింతుమాయని ఆయనకు విరోధముగా ఆలోచన చేసిరి." ఈ సంఘటన వారు ఆయనపట్ల ఎంతో ద్వేషాన్ని రెచ్చగొట్టి ఆయనమీద కక్ష తీర్చుకోవాలన్న భావం వారిలో కన్పించింది. వాస్తవానికి సమాజములో ఈ రెండు గుంపులు ఒకదానికంటే ఒకటి విభేదంగా ఉన్న గుంపులు. పరిసయ్యులనబడినటువంటి వారు యూదా తెగకు చెందినవారై ధర్మశాస్త్రాన్ని తూచా తప్పక పాటించాలని చాటేవారు,

మరియు రోమ, గ్రీకు నాగరికతను యూదులపై పడకూడదని ఎంతో వ్యతిరేకించేవారు హేరోదీయనులు అనబడినవారు హేరోదు యొక్క సూచనలను ఎంతో ప్రోత్సహించేవారు, అనగా రోమీయులకు కూడ సహకరించాలనే ఉద్దేశం దీనిలో ఇమిడివుంది. ఈ రెండు గుంపులు కూడ ఒకరినొకరు ద్వేషించుకునేవారే కాని, యేసు విషయం రానిచ్చినప్పుడు వారు ఏకం అయినారు. యేసు యొక్క ప్రారంభ పరిచర్యలోనే, మతాధికారులు ఆయన మీద దెబ్బతీయాలని ప్రయత్నించారు.

**యూదులతో ముఖాముఖిగా ఎదుర్కొనుట**

యేసు తన జీవితంలోని ఆఖరి వారంలో యెరూషలేములో ప్రవేశించినప్పుడు పరిస్థితులు మరి విషమించాయి. మత్తయి 22:15-46 వరకు యేసుకు మరియు యూదా గుంపులకు మధ్య తలెత్తిన అనేక విబేధాల గురించి నమోదుచేయబడి ఉన్నది. ఏలాగైన ఆయనను మాటల్లోని తప్పులను వలపన్ని ఆయనను పట్టుకోవాలని వారు ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. అయితే యేసు వారి యొక్క ఆత్మీయ అవివేకాన్ని కుంచిత మనస్సులను బాహాటంగా వేడుకకు కనపరచాడు. దానిలోని మొట్టమొదటి నిందారోపన పరిసయ్యులు మరియు హేరోదీయులు ఆయన తప్పిపోకుండా వలపన్నుటయే. వారి కైసరకు పన్ను కట్టడం చట్టపరమైనదేనా అని ప్రశ్నించారు. యేసు గనుక తప్పక కట్టాలి అని గనుక అనివున్నట్టయితే ప్రజలలో ఆయనకు ఉన్న అభిమానం తగ్గిపోతుందని భావించారు. ఒక వేళ గనుక ఆయన పన్ను కట్టకూడదని అన్నట్టయితే ఆయన రోమా అధికారులను దిక్కరిస్తున్నాడని వారు ఆయనను సభలోనికి ఈడ్చువచ్చుని భావించారు. అయితే యేసు యిచ్చిన జవాబులకు వారి నోళ్ళు మూతబడ్డాయి. ఎటు తోచని స్థితిలో విభ్రాంతిచెందారు. ఆయన యిలా అన్నాడు, “కైసరువి కైసరునకును దేవునివి దేవునికిని చెల్లించుడనెను” (మార్కు 12:17; లూకా 20:25).

యూదులలో యితర గుంపులలోని ప్రతినిధులు కూడి యేసును వలపన్నాలని ఎంతో ప్రయత్నించి విఫలులైయున్నారు. చివరిగా ప్రధాన యాజకులు, పెద్దలు ప్రజల యొక్క అధికారులు సమకూడి యేసును ఎలా బంధించుదము, ఆయనను హతమార్చడం ఎలా అనే పన్నాగాలు పన్నారు, యింత జరిగిన, ప్రజల్లో మాత్రం కల్లోలం రేపకూడదని ఉద్దేశించారు (మత్తయి 26:3-5). యిది పస్కా సమయం కాబట్టి వారు ఎంతో జాగ్రత్త వహించవలసివున్నది. యెరూషలేము పట్టణం నిండ, యాత్రికుల సమూహాలు ఈ పండుగ జరుపుకోడానికి కిటకిటలాడుతున్నాయి మరియు మెస్సీయ వస్తాడన్న ఎదురుచూపులు ఈ సమయంలో మరి విపరీతం అయిపోయాయి. అందువల్ల పట్టణమంత ఎంతో అలజడితో ఉన్నది. ఈ సందర్భంలో యే చిన్న చితుకు వ్యవహారం బయటపడ్డా ప్రజల్లో ఎక్కడలేని ఆందోళన సృష్టించి వారిని బాధకు గురిచేయటానికి కారణమౌతుంది. ఎంతోమంది ప్రజలు యేసు మెస్సీయ కాకపోయిన, ఒక ప్రవక్త అని నమ్ముతున్నారు. ఒకవేళ మత నాయకులు అల్లరి రేపినట్టయితే రోమవాళ్ళు ప్రతివారిని కఠినంగా శిక్షకు గురిచేసే అవకాశం ఉంది.

యేసు మరణానికి కారణం ఈ మత నాయకులను తన వాగ్దాటితో ఎదుర్కోవడం ఒక్కటే కాదు. ఆ యెరూషలేములో ప్రవేశింపగానే అక్కడ ఆలయంలో దుర్వ్యాపారము చేస్తున్న, వాణిజ్యం చేస్తున్న వర్తకులను, జంతు జాలలను అమ్మెవారిని ఆయన “అన్యుల ఆవరణం నుంచి వెళ్లగొట్టెను” (మార్కు 11:15-18). దేవాలయ శుద్ధీకరణాచారం

ప్రకారమైన ఈ కార్యన్ని చేయడం ద్వారా యేసు అనేక మత నాయకులను రెచ్చగొట్టాడు మరి ముఖ్యంగా ప్రధాన యాజకులు మరియు పరిసయ్యులు (ఈ ఆలయ కార్యకలాపాల నిర్వాహాధికార్లు), యేసు వారిపై తీర్పును తీర్చినట్లు మాత్రమే కాక ఈ ఆలయ వ్యవహారంపై తనకు పూర్తి అధికారం ఉన్నదని తాను తెలియజేసినట్టున్నది. మార్కు 11:18 ప్రకారం ఆ "జనసమూహమంత" అనివున్నది – అనగా "అక్కడ ఆరాధించుటకు వచ్చిన సామాన్య ప్రజలు" – "బోధకు బహుగా ఆశ్చర్యపడిరి." యిక్కడ యేసు యొక్క ప్రభావం యూదుల అధికారుల దృష్టిలో ఆయన ఎంత భయంకరమైనవాడని ప్రబలం చేసింది.

**యూదుల నాయకులకు విరోధంగా బోధించుట**

యేసు శిక్షపొందటానికి కారణమైన మరో సంఘటన, ఆయన ద్రాక్షతోటను గూర్చిన ఉపమానం, "దుష్టుడైన ద్రాక్షతోట యజమానుడు" (మత్తయి 21:33–41; మార్కు 12:1–12; లూకా 20:9–19 చూడు). వాస్తవానికి ఒక అమాయకమైన కథలా అనిపించిన గాని కొంత లోతుగా వెళ్ళితే ఎన్నో విరుద్ధమైన అర్థాలు ప్రస్తుతం ఉన్న వాతావరణాన్ని చూపించేదిగా ఉంది. ఈ కథలో ఒక వ్యక్తి ద్రాక్షతోటను నాటినాడు. కొందరు కోసెడి వ్యక్తులకు కౌలుకు యిచ్చి దూరదేశానికి వెళ్ళిపోయాడు. కొంతకాలం అయినతరువాత తన భాగమును తీసికొనివచ్చుటకు తన దాసులను పంపాడు యొకని కొట్టిరి, యొకని చంపిరి. రెండవ ప్రయత్నం కూడ అదే పరిణామమునకు గురియైంది. రెండవసారి అతను ప్రయత్నించినప్పటికి వారికి అవేపరిస్థితులు ఎదురైనాయి. చివరిగా ఆయన తన స్వంత కుమారుని పంపినాడు. ఒకవేళ తన కుమారుడు కాబట్టి ఆ గుత్తదారులు అతన్ని గౌరవిస్తారన్న నమ్మకంతో, వారు అతన్ని ఎదుర్కొనలేరు, హాని చేయరు అన్న ఉద్దేశంతో పంపాడు. అయిన్నప్పటికి వారు అతన్ని కూడ చంపివేశారు, ఎలాంటి ఉద్దేశంతో అంటే ఈ హక్కుదారుని గనుక హతం చేసేసినట్టయితే ఆ ద్రాక్ష తోటంతా పూర్తిగా వారు హస్తగతమవుతుంది అన్న ఉద్దేశంతో చంపారు. ఈ ఉపమానం ముగింపులో యేసు యిలా అడిగినాడు, "అలాంటప్పుడు ఆ తోట యజమానుడు వచ్చినాడు, ఆ ద్రాక్ష తోటలు పెంచే గుత్తదార్లను అతనేమిచేస్తాడు?" వెంటనే వారు వెతుక్కోకుండ, "ఆ దుష్టులను పూర్తిగా దుష్టత్వానికి గురుచేసి, ఆ తోటను ఎవరైతే కోత సమయంలో దానినుండి వచ్చే రాబడి అతనికి చెల్లించే వారుంటారో వారికి అతడు దాన్ని గుత్తకు యిస్తాడు" అని ఉత్తరమిస్తారు. చెప్పబడిన ఈ ఉపమానము, దీనికి వారికిచ్చిన ప్రత్యుత్తరంలోని ప్రాముఖ్యత గమనించినట్టయితే, పాత నిబంధనలో ఇశ్రాయేలు జనాంగమును దేవుని "ద్రాక్ష తోట" అంటు ప్రవక్తలు తరచుగా వివరించేవారు (యెషయా 5:1–7; యిర్మీయ 2:21 చూడు). ద్రాక్ష తోట ఒకరి చేతిలోనుండి తీసికొని వేరొకరికివ్వడం అనేది యూదా రాజ్యాన్ని కించపరచినంత పనవుతుంది, అంతేగాక నాయకులను భయకంపితులను చేసినంత పనవుతుంది. 43వ వచనంలో యేసు యిదే మాటలు చెప్పినాడు: "కాబట్టి దేవుని రాజ్యము మీయొద్దనుండి తొలగింపబడి, దాని ఫలమిచ్చు జనులకియ్యబడునని మీతో చెప్పుచున్నాను." మత నాయకుల మీద యిది ఎంత ప్రభావం కలిగియుంటుంది: "ప్రధాన యాజకులును పరిసయ్యులును ఆయన చెప్పిన ఉపమానములను విని, తమ్మును గూర్చియే చెప్పెనని గ్రహించి ఆయనను పట్టుకొన సమయమును చూచుచుండిరి గాని జనులందరు ఆయనను ప్రవక్తయని యెంచిరి గనుక వారికి భయపడిరి" (మత్తయి 21:45, 46).

**స్నేహితుని ద్వారా మోసగింపబడుట**

యేసు తన అనుచరుల్లో ఒకడైన యూదా ఇస్కారియోతు ద్వారా మోసగింపబడి బంధించబడినాడు. యోహాను 18:31 యిలా చెబుతుంది, రోమావారి అనుమతిలేనిదే యూదావారు చట్ట ప్రకారం ఎవరినీ శిక్షించరు, అందువల్ల యేసులో ఏదో ఒక తప్పుపట్టి ఆయనను పిలాతు ముందు నిలబెట్టాలని, శిక్షకు గురి చెయ్యాలని వారు శతవిధాల ప్రయత్నించారు. (అంటే వారు చట్టాన్ని ఎప్పుడు ఉల్లంఘించలేదని దాని అర్థం కాదు, కాని అపొస్తలుల కార్యములు 7:54–8:1లో ఒక గుంపు కార్యానికి చెందినదేకాని, అది చట్ట పరమైన శిక్ష కాదు సుమా.) మత్తయి 26:57–68 ఏమని చెబుతుందంటే, గెత్సేమనెలో యేసు పట్ట బడడం బంధించబడిన తర్వాత ప్రాధాన యాజకుడైన కయప యింటికి తీసికొనిపోబడినాడు. ఆ సమయంలో అనేకులైన మత నాయకుల ద్వారా అనరాని వినలేని ప్రశ్నలకు ఆయన గురైనాడు. అందరు దొమ్మిగా ఆయన్ను ప్రశ్నించారు అనడంలో సందేహం లేదు. వారంతా విషయాలన్ని విన్న తర్వాత దేవదూషణ చేస్తున్నాడంటూ ఆయన మీద నింద మోపబడింది అంతేగాని ఆయన తాను మెస్సీయ అని చెప్పుకున్నందు చేత మాత్రం కాదు. మెస్సీయా అని చెప్పుకోవడం అది మతపరమైన నేరం కాదు. 26:64, 65 ప్రకారం మనం గమనించినట్లు యేసు తాను మెస్సీయనని చెప్పుకున్నందుచేత మాత్రమే కాదు, వారు ఆయన "దేవుని కూడి పార్శ్వమున కూర్చుంటాడు [అంటే దేవుని], పరలోకంనుండి మేఘాల్లో వస్తాడు" అన్న విషయం ద్వారానే దేవునంతస్థాయికి తానున్నానని ఆయన చెప్పుకున్నందున ఆయనకు వెంటనే శిక్షవిధించాలని ప్రధాన యాజకుడన్నాడు: "వీడు మరణమునకు పాత్రుడనిరి" (66 వచనం).

**అన్యాయమైన విచారణలు**

యేసు శిక్ష అమలుపర్చడంలోని తరువాత అంశము ఆయనను పిలాతు ముందు విచారణకు తేవడం. మతాధికారులు గ్రహించిన విషయమేమనగా, యేసు దేవ ధూషణ చేస్తున్నాడంటూ ఆయన మీద అపవాదం వేయడంలో పిలాతు ఏమంత సుముఖంగా లేడని. యేసు ప్రభుత్వంపై తిరుగుబడే నాయకుడని యేసుపై వారు నింద వేశారు (లూకా 23:1–5). ముఖ్యమైన అపవాదం ఏమంటే, కైసరుకు పన్ను కట్టకుండ అడ్డగిస్తున్నాడని (వాస్తవానికి ఆయన అలా చేయలేదు) మరియు తాను రాజును అంటూ వాదిస్నున్నాడని, ఈ రెండు నేరాలు ఆయన మీద మోపినట్టయితే, రోమా ప్రభుత్వ మేలును, గౌరవ ప్రతిష్ఠలను కాపాడడమే ముఖ్యాంశంగా భావిస్తున్న పిలాతు యేసును తప్పక విచారణలోనికి లాగగలడని వారికి బాగా తెలుసు. నాలుగు సువార్తల్లో, ఈ సంఘటన పట్లగల వివరాలను చూస్తే, యేసు పట్లవారికిగల శత్రుత్వాన్ని ప్రదర్శించడానికి వారు ఆయనపై వేస్తున్న ఈ నిందలన్ని ముఖ్యమైన కారణాలు కాదంటూ పిలాతు కొట్టిపారవేశాడని ఉన్నది (రోమీయుల క్షేమాన్ని గురించి యూదులకు అసలు పట్టదు!) అందువల్ల, పిలాతు యేసును విడిపించాలని భావించాడు. చిట్టచివరకు పిలాతు వారి బెదిరింపులకు భయపడవలసివచ్చింది, యేసును అనగా సింహాసనాన్ని అధిరోహిస్తాడన్నంత భయాన్ని కల్గిస్తున్నవాణ్ణి (యోహాను 19:12) విడిపించి బ్రతుకనిచ్చినట్టయితే తాను కైసరుకు నమ్మక ద్రోహియని ప్రజలు నిందించే అవకాశమున్నదని గ్రహించాడు. సరే యిలాంటి నిందాపనిందలు తనమీదపడడం పిలాతుకి

యిష్టంలేనే లేదు. యేసు అమాయకుడు అని అతడు గుర్తించినప్పటికి ఆ సందర్భం – తన ప్రాణంమీదకు వచ్చే ముప్పుకు యేసుకు మధ్య ఉన్నదని అందుచేత – యేసు మాత్రమే మరణించాలని పిలాతు నిర్ణయానికి వచ్చాడు. "అప్పుడు సిలువవేయబడుటకై అతడాయనను వారికి అప్పగించెను" (యోహాను 19:16).

### బలహీనుడైన పరిపాలకుడు

ఈలాగు యూదులు తనను ఆటపట్టించాలని పిలాతు అనుమతించినట్టు కొందరు అనుమానం వ్యక్తపర్చుచున్నారు. తాను పరిపాలిస్తున్న యూదా ప్రజలను పిలాతు ఎంతో కించపరచాడు అదే మాదిరిగా వారు కూడ అతని ద్వేషించారు (లూకా 13:1); కాని ఒక వాస్తవం యిక్కడ బయటపడుతుంది. అదేమంటే వాళ్ళుకూడ వారి వారి యిష్టాన్ని అతడు నెరవేర్చడానికతణ్ణి లొంగదీసుకున్నంత పని చేశారు. క్రీ.శ. 26లో పిలాతు పాలస్తీనాకు పరిపాలకునిగా వచ్చిన వెంటనే రోమా విధానాలను ప్రవేశపెట్టి యూదుల అసూయ ద్వేషాలను రేపినాడు. యెరూషలేంలో, యూదుల మనసునొచ్చుకొనేంతగా, బహు అసహ్యమైన "చెక్కబడిన రూపాలు" వెలిశాయి. పిలాతునొద్దకు ఒక ప్రతినిధి వర్గం పంపబడింది. వారు ఐదు రాత్రింబగళ్లు అతడేర్పరచిన విధులు విధానాలు ఎత్తి వేయవలసిందిగా బ్రతిమాలినారు, అతడు వారి విన్నపాలను మన్నించకపోగా పై పెచ్చు ఆరవ రోజు తన సైనికులను వారిపై కత్తి దూయవలసిందిగా ఆజ్ఞాపించాడు. యూదులు తమ చట్ట ఉల్లంఘనకు ప్రతిగా తమ ప్రాణాలొడ్డడానికైనా వెనుకాడలేదు. పిలాతు తనెదుటనున్నది అతి పవిత్రమైన సందర్భానికి చెందిందని గ్రహించి, ఆ విధంగా నరమేధ చేయడం ద్వారా ఎలాంటి ఫలితం లేదని తెలుసుకొని తాను నిల్పిన కళా రూపాలను ఎత్తి వేశాడు, తొలగించాడు.[1] యూదులను మంచి చేసుకొనే విషయంలో పిలాతు విఫలమైనాడు. చివరకు అతడెంత పాపానికి ఒడ్డి నాడంటే తన్ను కాపాడుకోడానికి ఒక నీతిమంతుని బలి చేయడానికైనా వెనుకాడలేదు.

### బహుముఖ జవాబు

చారిత్రాత్మకంగా మాట్లాడినట్టయితే యేసు ఎందుకు మరణించాలి? దానికి బహుళార్థక జవాబులున్నాయి. ఆయన యూదా మతనాయకుల మనోభావాలను రెచ్చగొట్టినాడు కాబట్టి. ఆయన యూదులకు అతి పవిత్ర ప్రతిష్ఠితమైన సంస్థలు, చివరకు దేవాలయం పైనా అధికారమున్నట్టు వాదించాడు కాబట్టి మరణానికి గురైనాడు. ఆ దినాల్లో ఉనికిలోవున్న యూదా విధానాలను కూలద్రోయబడతాయని ముందుగానే ప్రవచనాత్మకంగా పలికాడు కాబట్టి ఆయన మరణించినాడు. ఆయన మరణానికి మరో కారణమేమంటే, ఆయన సమకాలీకులు (యూదా మతాధికారులుగా చెలామణి అవుతున్నారు) ఆయనను ఒక దేవదూషకునిగా భావించారు. ఆయన రాజ్యాధికారాన్నెదిరించే తిరుగుబాటు దారుడనే నేరారోపణనుబట్టి మరణించాడు. యేసువలన రాజకీయ ప్రమాదం లేదని గ్రహించి, ఆయనను మరణమునకు అప్పగించమన్న దానిని ఎదుర్కొనుటకు రోమా అధికారులు బలహీనులైనందున ఆయనను మరణమునకు అప్పగించిరి. వాస్తవానికి ఆయనను మరణపర్యంతం నెట్టుకొనిపోయిన బలమైన కారణాలు లేనప్పటికి ఆయనపై శిక్ష అమలు చేయవలసివచ్చినది. ఈ వివరాలన్ని చరిత్ర ఆధారాలనుబట్టి అందినవి, స్పష్టం చేయబడినవి.

**"యూదులను" నిందించాలా?**

క్రొత్త నిబంధన (సువార్తలు అని పిలువబడుచున్న ఆ నాలుగు ప్రాముఖ్యమైన గ్రంథాలు) "యూదులకు వ్యతిరేకమైనవని"[2] పిలువబడేది, క్రైస్తవ్యానికి ఆచారపరమైన బద్ధ శత్రువులైన యూదుల మీద నింద మోపడానికోసం నిర్దేశించబడింది. ఒక వాదనేమనగా యూదా మతాధికారులు యేసును కాపాడాలని, కాని రక్త పిసాసియైన పిలాతు యూదుల కోసం ఆయన మరణాన్ని త్రిప్పివేసాడు. కాబట్టి పిలాతు మరియు రోమీయులను ఈ సందర్భములో నిందించాలి. దీనికి తోడు సువార్తలు ఎలా ఉపయోగపడినాయంటే, యూదులను ద్వేషించే కొన్ని గుంపులు యూదులు క్రీస్తును చంపినవారని, వారు అన్నివిధాల దూషణకు అర్హులని, వారిని తప్పక దూషించవలసిందేనని చెప్పుటకు సువార్తలను ఉపయోగించారు, మరి ఈ సువార్తలు చెప్పేది అదేనా? అవి యూదుల వ్యతిరేక రచనలా?

యిక్కడ ఈ సువార్తలు యింకా యూదా వ్యతిరేక భావాలను ప్రభల్యం చేయుటకు ఉపయోగించారు అనే ఒక వాస్తవాన్ని గ్రహించేకు ముందు, సువార్తలు యూదా వ్యతిరేక భావాలను వ్యక్తం చేయడానికనే ఉద్దేశంతో వ్రాయబడినవి కావు అని తెలుసుకోవాలి. సువార్తలు బహుశ యూదా ప్రముఖులను మంచిగా వెలుగులోనికి తీసికొని రాకపోవచ్చు, ఎందుకంటే యేసుకు వ్యతిరేకులైన యూదా వ్యక్తులను గూర్చే వ్యవహరిస్తుంది. కాబట్టి, ఏదేమైన యూదులందరిని ఒకే విధంగా చిత్రీకరించడం లేదు, ఎందుచేతనంటే, యూదా వ్యతిరేక భావనను వ్యక్తం చేయడం నిందించడానికి తగిన కారణం సంజాయిషీ అవసరమై ఉన్నది కాబట్టి.

ఒక సత్యమేమంటే, ఈ సువార్తలు కొందరు యూదా ప్రముఖులను వెలుగులోనికి తెచ్చి సుమూఖత కనబర్చాయి. అరిమతయియ యోసేపు అనే యూద ప్రముఖుని గూర్చి నాల్గు సువార్తలు చెబుతున్నాయి. యూదా సమాజానికి ఆయనొక నాయకుడు, సన్‌హెడ్రిన్ కౌన్సిల్ సభ్యుడు. యేసును నిందించింది ఈ సన్‌హెడ్రిన్ సభయే. యేసు దేహాన్ని సమాధి చేయడానికి తనకు అప్పగించవలసిందిగా పిలాతును కోరిన వ్యక్తి యితడే సుమా! ఇదెంతో ధైర్యంతోను కరుణా హృదయంతోను జరిగిన విషయం. అది యేసునకు జరిగినది మాత్రమే కాదు, యేసుతో స్నేహ భావాన్ని పెంచుకున్న మరే వ్యక్తికైనా జరిగేదే (మత్తయి 25:57–61; మార్కు 15:42–47; లూకా 23:50–56; యోహాను 19:38–42). ఈ పనిలో యోసేపు నీకొదేము యొక్క సహాయ సహకారాలందుకున్నాడు, ఈ నీకొదేము "యూదుల అధికారి" మరియు ఇశ్రాయేలు ప్రముఖుడైన బోధకుడు ["ఒక" బోధకుడు అన్నట్లు ఏ అనువాదాల్లో కనబడదు] యింతకు మునుపు ఒకసారి యేసును ఎలాంటి ఆధారాలు లేకుండ నిందించడానికి శిక్షించడానికి సిద్ధపడుతున్న సన్‌హెడ్రిన్ సభను అది తప్పని సవాలు చేశాడు (యోహాను 3:1, 10; 7:50–52).

యోహాను సువార్తలో చూచినట్టయితే యేసు వ్యతిరేకులను ఒక్క మాటలో "యూదులు" అని తేలికగా చెప్పబడింది. కాని యేసు మరణానికి కారకులైన యూదులందరిని యోహాను ద్వేషిస్తున్నాడు, వారినే కాదు వారి సంతతి అంతటిని ద్వేషిస్తు అసహ్యించుకుంటున్నాడు అనే నేరారోపనకు దారితీసింది. మొదటి శతాబ్దపు యూదా చరిత్రకారుడైన జోసీఫస్ జీలట్స్ (Zealots) అనేవారిని ఉద్దేశించి యిదే కఠినమైన పదాలు వాడినాడు, ఎందుచేతనంటే వారు రోమా ప్రభుత్వాన్ని తూలనాడి క్రీ.శ. 70లో యెరూషలేం నాశనానికి కారుకులైనారు కాబట్టి.

ఆ సమయంలో జరిగిన అలజడి, విప్లవానికి, రోమా ప్రభుత్వం పై తిరుగుబాటు అంతటికి "ఆ యూదులే" కారణం అంటూ వారిమీద నిందవేశాడు.[3] యోహాను కూడ అదే పదజాలం వాడినాడు. అదే విధంగా, పాత నిబంధనలోని హెబ్రీ ప్రవక్తలు అవిశ్వాసులు, తిరుగుబాటు స్వభావంగల యూదులను నిందించారు. ఈ పద జాలం యోహాను సువార్తలో చేర్చబడడం అంత సబబుగా లేదు గదా, అది "యూదా వ్యతిరేక" స్వభావ లక్షణాలను కలిగియుండలేదు (మలాకీ గ్రంథంలో, యిలాంటి అనేక ఉదాహరణలను చూడగలం).

ఈ సందర్భంలో, మత్తయి 27:25లో ప్రత్యేక సంఘటనలను చూడగలం. పిలాతు యేసు విషయంలో "తన చేతులు కడుక్కోవడం" (24 వచనం), ప్రజలు చూచి (పెద్దలు, ప్రధాన యాజకుల ప్రోద్భలంతో) పెద్దగా కేకలు వేశారు, "అతని రక్తము మా మీదను మా పిల్లల మీదను ఉండును గాక!" ఈ ఒక్క వచనం ఎలా వివరించబడిందంటే, యేసు యొక్క మరణానికి యూదులంతా ముక్కుమ్మడిగా బాధ్యులు అయ్యున్నారని. ఏదెలావున్నా "అంతా ముక్కుమ్మడిగా నేరస్థులు" అనే వచనం పెద్దగా అభినందిచాల్చిన వచనం కాదు. దేవుడు ఈ శిక్షను ఆమోదించినట్లుగా గాని లేదా క్రొత్త నిబంధన రచయితలు ఈ తలంపు కలిగియున్నట్టుగా గాని లేదు. మత్తయి విధానంలో ప్రజలు అలా అన్నారు అని మాత్రం సంక్షిప్తంగా రాస్తున్నాడు, అంతటితో దాన్ని మనం వదలి పెట్టాలి.

ఇక్కడొక విషయాన్ని మనం గ్రాహ్యం చేసుకోవాలి. యేసు సిలువ మరణం అనేది ఒక యూదుని కథ, యూదులచే శిక్షింపబడినవాడు అనియు ఈ కథంతా యూదుల ద్వారానే వ్రాయబడిందని (లూకా తప్ప, క్రొత్త నిబంధనలో అతనొక్కడే అన్యుడైన రచయిత). "యూదా తత్వ వ్యతిరేకత" అన్నదంత భావయుక్తమైనది కాదు, ఎందుకంటే, యేసు ఆయన యొక్క అనుచరులంత యూదులైయున్నారు. సువార్తల్లో వ్రాయబడియున్నదంతా యేసుకు వ్యతిరేకంగా నిలిచిన కొందరిని గురించి తెల్పే సందర్భం మాత్రమే. ఈ రోజున దీన్ని మనం సందర్భానుండి దూరం చేసి యూదుల మీద బాణాన్ని ఎక్కుబెట్టినట్టు మాట్లాడం, చరిత్రను కాదనడం మాత్రమే అవుతుంది, వాస్తవమైన పాఠ్య వివరణను తప్పుగా వివరించినట్ట వుతుంది.

ఇక్కడ మనమేదో కల్పనా కథతో మనం యిక్కడ వ్యవహరించడం లేదు అంటే మనం మన యిష్టానుసారంగా మనం మన మానసిక ప్రవృత్తిని ఆధారంచేసుకొని, మన స్వంత ఆత్మీయతను లేదా మనోభావాలను, యిష్టాయిష్టాలను ఆధారంచేసుకొని మన యిష్టంవచ్చినట్లు దాన్ని ప్రకటించడానికి చేయ వీలులేదు. ఎందుచేతనంటే, యేసు మరణం ఒక చారిత్రాత్మక సంఘటన, దాన్ని మొదటి రెండవ శతాబ్దాల ఒక ప్రక్క యూదులు, యూదేతరులు ఋజువులతో సహా అసాంతం పరిశీలించి సత్యమని నిరూపించారు. మనకిష్టం లేనంత మాత్రాన మనం చరిత్రను తిరిగి వ్రాయడానికి మనకెలాంటి స్వేచ్ఛలేదు. అప్పటికెవరో యిలా అన్నారట; చరిత్రను మార్చడానికి ప్రయత్నిస్తే దాన్ని పోగొట్టుకుంటాం. ఏదో మన వ్యక్తిగత అభిరుచులకనుగుణంగా మలుచుకున్నట్టయితే అసలు ఏం జరిగిందో అన్నది మరుగై పోతుంది. యేసు యొక్క చరిత్ర క్రీస్తు యొక్క నిస్వార్థ సమర్పణాయుత ప్రేమ, మానవజాతిని విమోచించడానికి దిగివచ్చింది. అది ఎక్కువగా "యేసును ఎవరు చంపారు" అనే దానిని గురించి కాక, "యేసు ఎవరు మరియు ఆయన ఎందుకు చనిపోయాడు" అనేదాని గురించినదై ఉంది.

అదే సమయంలో, ఈ కథలో ఆయన శత్రువుల గురించి వారు ఆయనను శిక్షించాలి శిక్షించాలి అని అనడం గురించి, ఆయనను చివరకు చంపడంవరకు సాగిన పరిస్థితుల గురించి వివరించబడినది. ఈ విధంగా తప్ప మరేవిధంగా ఈ కథ చెప్పబడలేదు. జరిగిన దానంతటిని బట్టి వారిని (వారి సంతతిని) అనడానికి గాని ద్వేషించడానికి గాని వీల్లేదు. పలాని వాళ్ళే అంటూ పక్షపాతము బుద్ధితో మాట్లాడ కూడదు.

కొంతమంది సందేహస్తులు, ముఖ్యంగా జీజస్ సెమినార్ వారు యేసు యొక్క మరణాన్ని గురించిన చారిత్రాత్మక వాస్తవాలకు న్యాయ్యం చేకూర్చుకోడం లేదే. దీనికంతటికి కారణం వీరు అంగీకరించకపోవడం, మరియు సువార్తల్లో "యూదా వ్యతిరేకత" అన్న భావాన్ని కొట్టిపారవేయడానికి వీరు కంకణం కట్టుకున్నారు. సువార్తల్లో యేసు యొక్క దైవత్వాన్ని, మెస్సీయ తత్వాన్ని, ప్రభువు అన్న అధికారాన్ని పూర్తిగా కొట్టిపారవేశారు. దానికి మారుగా ఆయననొక దేశదిమ్మరి అని, సన్యాసి అని, మంచి కథలు చెప్పకుంటూ తిరిగే వాడని, చిన్న పిల్లలను ఆశీర్వదించేవాడని, ఎవరినీ నిందించేవాడు, బాధపర్చేవాడు కాదని అంటారు. ఆ విధంగా వారు ఆయన మరణానికి ఎలాంటి అర్థం, ఉద్దేశం లేకుండ చేశారు.

పిలాతు హస్తాల్లో యేసు యొక్క మరణం (యూదుల అధికార గుణం అనుసరణీయతను బట్టి) చారిత్రాత్మకంగా గొప్ప వాస్తవంగా నిలిచింది. దీన్ని అటు క్రైస్తవులు, క్రైస్తవేతరులు కూడ అంగీకరించవలసిందే. యేసు తానేమైయున్నాడో, తన గురించి సువార్తల్లో ఏమని చెప్పకున్నాడో అది నిజం కాకపోతే ఆయన చెప్పిన దాన్నిబట్టి ఆయన్ను చంపడానికి పూనుకొనవలసి వచ్చిందే అర్థంకావడం లేదు.

## యేసు మరణానికి వేదాంతపరమైన కారణాలు

యేసు యొక్క మరణానికి సంబంధించిన రెండవ విధానమైన కారణాలు చరిత్రతో మనం రుజువు పరచలేము. అవి విశ్వాసం మీద ఆధారపడి చేయవలసిందే. ఎందుచేతనంటే, చరిత్ర పరంగా అవి రుజువుపర్చటానికి లేదా కాదని రుజువు చేయటానికి వీలుకాదు. వాటి విషయమై మనం ఆలోచించేటప్పుడు యేసు మరణానికి చారిత్రాత్మక కారణాలను యిస్తున్న మూలాధారాలే యీ కారణాలను యిస్తుంది. దీనికి మనం బాహ్యా సంబంధమైన కారణం ద్వారా కావలసినన్ని ఆధారాలు లభిస్తున్నాయి. కాబట్టి ఒక ప్రక్క వేదాంతపరంగాను మరో ప్రక్క చారిత్రాత్మకంగాను నమ్మడానికి మంచి ఆధారం కల్గివున్నాము, యేసు యొక్క మరణాన్ని గురించి వేదాంతపరమైన కారణాలు ఈ సువార్త మనకు అందిస్తున్నాయి. మరియు ఆది సంఘ విశ్వాసులు దేన్నైతే ఆయనను గురించి నమ్మినారో అది ఎంతో ప్రాముఖ్యంగా మనం అంగీకరించడానికి ఆధారంగావుంది. వేదాంతపరంగా మాట్లాడాలంటే, యేసు ఎందుకు మరణించాడు?

### ఆయన ఉద్దేశాన్ని నెరవేర్చుకొనడానికి

యేసు తనకై తానే, తాను సిలువ మరణం పొందటం ఎంతో "ప్రాముఖ్యమని" చెప్పినాడు. అంటే ఆయన లక్ష్యం ఏమిటో? ఆయన యిలా అన్నాడు, "మనుష్యకుమారుడు బహు శ్రమలు పొంది, పెద్దలచేతను ప్రధాన యాజకులచేతను శాస్త్రులచేతను విసర్జింపబడి, చంపబడి, మూడవ దినమున లేచుట అగత్యమని చెప్పెను" (లూకా 9:22). ఈ మాట

లు చెప్పుటతో ఆయన ఒక గ్రీకు పదాన్ని వాడారు (*dei*) అనగా యిది "తప్పనిసరి" అర్థం, మరియు ఏదో వొత్తిడికి తప్పక చేయాలని నిర్ణయించుకొనటం అది బహుశ దైవికపరమైన వొత్తిడి అయివుండొచ్చు (అది దేవుని చిత్తము) వ్యక్తిగత వొత్తిడివైవుండవచ్చు లేదా పరిస్థితుల యొక్క వొత్తిడి కావచ్చు. యేసు విషయంలోనైతే, ఆయన మరణం యాదృక్షకరంగా కాదు లేదా ఆయన కొట్టిపారవేసే విషయం కాదు. ఆయన అది దైవికపరమైన అవసరమైవున్నదని ఆయన గ్రహించాడు కాబట్టి, ఆయన జీవితమంతా కూడ ఈ పంథాలోనే ... జరిగిపోతుందని భావించాడు. ("ఆవేశపూరితమైన" రెండు సూచనలను చూడు, లూకా 9:44 మరియు 18:31–33.) యేసు చెప్పిన రీతిలో "సమాప్తమాయెను" అని తను మరణించే సమయంలో అన్నాడు (యోహాను 19:30). *ఏమి* "సమాప్తమైనది"? ఆయన మరణం ద్వారా ఏమి సాదించాడు?

**నూతన నిబంధన స్థిరపర్చటానికి**

మత్తయి 26:26–28లో ఉన్న అర్థాన్ని బట్టి చూస్తే దానికి మంచి జవాబు గమనించవచ్చు. యేసు చివరి రాత్రి భోజన సమయంలో తన శిష్యులతో ఆయన రొట్టె విరిచి ద్రాక్షరసపు గిన్నె వారికందించేటప్పుడు. యిక్కడ రొట్టే ఆయన శరీరానికి సూచనగా ఉంది, ఆయన పాత్రను అందించేటప్పుడు, "యిది నా క్రొత్త నిబంధనకు సంబంధించిన నా రక్తము అనేకుల పాప క్షమాపణ నిమిత్తము ప్రోక్షింపబడినది" అని చెప్పినాడు. ఈ రెండు ప్రాముఖ్యమైన కీలక తలంపులు యిక్కడ బయలుపడుతున్నాయి. మొదటిగా క్రొత్త నిబంధన స్థిరపర్చడానికి తన మరణం కారణమౌతున్నదని యేసు వ్యక్తిగతంగా చూచినాడు. ఈ నిబంధన దేవునికి ఆయన ప్రజలకు మధ్య జరుగుతుందని యెరిగివున్నాడు. "పాత నిబంధన" నిర్ణయం ప్రకారం చూచినట్టయితే జంతువుల రక్త ప్రోక్షణము అని ఉన్నది. క్రొత్త నిబంధనలో క్రీస్తు యొక్క రక్తము ఆయన స్వయంగా ఆచరించడంవల్ల, ప్రోక్షించటంవల్ల స్థిరపర్చబడింది. "యేసు రక్త ప్రోక్షణం" గూర్చిన మరియు ఆయన మరణం గూర్చిన పూర్తి వివరణకొరకు చర్చనీయాంశంగా (హెబ్రీయులకు 9:15–22 చూడు). "పాప క్షమాపణ" అనేది తర్వాత కీలకమైన అంశంగా ఈ వాక్యభాగంలో చూస్తాము. యేసు ఎప్పుడు మరణించాడు, క్రొత్త నిబంధన ప్రకారం, పాప క్షమాపణ నిమిత్తమైన మార్గాన్ని అందించడానికి. "... లోక పాపమును మోసుకొని పోవు దేవుని గొఱ్ఱెపిల్ల" అని యోహాను 1:29లో ఆయనను పిలువడానికి రుజువులవే. ఇశ్రాయేలు గొఱ్ఱె పిల్లలను మరియు యితర జంతువులను వారి పాపక్షమాపణ కోరుకొంటు బలిగా అర్పించేవారు. యేసు తన స్వరక్తాన్ని (మరలా హెబ్రీయులకు 9) పాపక్షమాపణ నిమిత్తమై ఆకరిగా అర్పించాడు, మరి ఎప్పటికిని అర్పించకూడనంత శక్తివంతమైనది కాబట్టి (హెబ్రీయులకు 10:11–18; రోమీయులకు 3:21–26 చూడు).

**పాప క్షమాపణ అనుగ్రహించుటకు**

ఆది సంఘ క్రైస్తవులు "లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపములనిమిత్తము మృతిపొందెను" (1 కొరింథీయులకు 15:3) అంటు వారి సందేశంలో అతిప్రాముఖ్యమైన విషయంగా ప్రకటించుకున్నారు. క్రొత్త నిబంధన వ్యక్తం చేసే మరొక విధానం చూచినట్టయితే, యేసు మన పాప దోషమును మరియు శిక్షను భరించాడు అంటూ మరో విధంగా

వ్యక్తచేయడం జరిగింది. అనగా దేవుడే గొఱ్ఱెపిల్లను బలిచేయటం జరిగిందని లోక పాపాలంతటి కొరకు ఆయనను బలి యివ్వటం ద్వారా దేవుని ఉద్దేశం ద్విగునికృతం అవుతుందని ఉద్దేశించబడినది. యెషయా 53లో పూర్తి వివరణ యిస్తూ 1 పేతురు 2:24లో ఈ విషయం ఎంతో కులంకుషంగా చెప్పబడింది: "మనము పాపముల విషయమై చనిపోయి, నీతివిషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థతనొందితిరి."

*పాపము* అనే ఆలోచనకు దూరంగా యేసు మరణాన్ని మనం ఆలోచించుకొనుటకు అసలు సాధ్యపడదు. లోకంలో ఈ రోజున *పాపం* అనే మాట ఏదో విదేశీ పదంగా భావించబడుతుంది, ఈ పాపం అనే భావాన్ని పూర్తిగా గ్రహ్యం చేసుకొనబడనట్టయితే యేసు యొక్క మరణము ఒక దారుణమైన మరణముగా నిరూపయోగంగా నిలబడిపోతుంది. మనం పాపం గురించి ఆలోచించినట్టయితే, యేసు చేసిన దాని యొక్క ఆవశ్యకతను తప్పక గ్రహిస్తాము.

### మరణం పై విజయము

ఎలాంటి అర్థవంతము ఔన్నత్యమైన భావాలు యేసు మరణం యొక్క అర్థాన్ని అధికమించలేవు. పౌలు రోమీయులకు 5:12–21 వరకు వ్రాసిన భాగంలో యేసు మన పక్షంగా మరణాన్ని జయించాడని వ్రాస్తున్నాడు. ఆయన మరణాన్ని మన కొరకు హత్తుకోవడం మరియు మరణంనుండి తిరిగి లేవటం ద్వారా మనందరం ఆయన విజయంలో పాలు పొంపులుగలవారుగా ఉండాలంటూ ఆహ్వానించడం జరిగింది. హెబ్రీయులకు 2:14, 15 వచనాల ప్రకారం మనము మరణం నుంచి విడుదల పొందామనియు అంతేగాక మరణం గూర్చిన భయంనుండి కూడ విడుదల పొందామని అర్థం చేసుకోవాలి. విలియం జేమ్స్ అనే తత్వవేత్త యిలా అంటున్నాడు, "మరణం అనేది మనయొక్క సంతోషానికి మన భావోద్రేకాలకు అంతంలో ఉండే ఒక పురుగులాంటిది?" ఎలాగైతేనేమి ఆలాంటి చీకటి సంకేతాలు నిజము కాకపోయినా, క్రొత్త నిబంధన దానిని ఎంతో ఆనందముతో ప్రకటిస్తుంది. యేసునిబట్టి మనం ఏ భయంలేకుండా ముందుకు సాగాలంటూ ఎంతో సంతోషంగా మనకు ప్రకటిస్తుంది.

### ధర్మశాస్త్రాన్ని నెరవేర్చడానికి మరియు దాన్ని ఎత్తివేయడానికి

అపొస్తలుడైన పౌలు యిలా అంటున్నాడు, "ధర్మశాస్త్రము యొక్క శాపమునుండి" యేసు యొక్క మరణం మనలను విడుదల చేస్తుంది (గలతీయులకు 3:13, 14). అంటే పౌలు పాత నిబంధన ఒక శాపం అని భావించాడని దాని అర్థం కాదు. దానికి బదులుగా "ధర్మశాస్త్రము యొక్క శాపం" అంటె, ధర్మ శాస్త్రమును అనుసరించుటకు బలహీనులమని మరియు దాని ఫలితంగా వచ్చిన శిక్షను తెలుపుతుంది. ఈ ధర్మశాస్త్రం యొక్క వాదన ఎలా ఉంటుంది అంటే, దాన్ని మనం నెరవేర్చేవరకు మనలను క్షేమకరంగా ఉంచుతుంది (యాకోబు 2:10, 11); లేనట్లయితే మనకు ధర్మశాస్త్రం వ్యతిరేకంగా నిలబడుతుంది. కొన్నిసార్లు చట్టాలనేవి తప్పుడు కార్యాలు చేయకుండ మనలను దూరంగా ఉంచుతాయి అంతేగాని మనం చేసే అపచారాలను బట్టి అవి సవరణలుచేయబడవు. మనకు వ్యతిరేకంగా నిలబడి మనల్ని విచారణలోనికి తీసుకువస్తాయి. పౌలు యేసు యొక్క మరణం గూర్చి మాట్లాడుతూ, యేసు

యొక్క సిలువ మరణం ధర్మశాస్త్రం మనకు ఏమి చేయలేకపోయిందో దాన్ని చేయటానికి పూనుకుంటుంది అన్నాడు. ఎందుచేతనంటే, ధర్మశాస్త్రం శరీర సంబంధమైనది కాబట్టి అది ఏదియు చేయలేదు. దేవుడు తన స్వంత కుమారున్ని ఈ పాప శరీర రూపంలో పంపించడం ద్వారా పాపానికి శిక్ష విధించాడు. దేవుడు శరీరంలోని పాపాన్ని నిందిస్తున్నాడు, "శరీరము ననుసరింపక ఆత్మ ననుసరించియే నడుచుకొను మనయందు ధర్మశాస్త్ర సంబంధమైన నీతివిధి నెరవేర్చబడవలెనని పాప పరిహారమునిమిత్తము దేవుడు తన సొంత కుమారుని పాప శరీరాకారముతో పంపెను" (రోమీయులకు 8:3). మనకోసం యేసు మరణించడం ద్వారా ఆయన పాప శిక్షనుండి మనలను విడిపించాడు. మనం మన పై ఆధారపడి దేవున్ని తృప్తిపరచలేదుగాని యేసు యొక్క రక్తమునందు విశ్వాసమునుబట్టి దేవున్ని సంతృప్తిపరచగలము.

## నూతన జీవాన్ని ప్రసాదించడానికి

"పాపానికి చనిపోయి," యేసు క్రీస్తు యొక్క మరణం ద్వారా "నీతికొరకు జీవించుటయే" ఈ ధర్మశాస్త్రానుండి విడుదల పొందుటతో గల సంబంధం. రోమీయులకు 6:1-4లో పౌలు ఈ ప్రశ్నకు జవాబు యిస్తున్నాడు. దేవుని కృప మనకు యేసు క్రీస్తు ద్వారా అనుగ్రహించబడుతుందంటే యిక మనము పాపంలోనే కొనసాగుచు "కృప విస్తరించాలని కోరుకోవడం కాదు." ఆవిధంగా "జరుగకుండును గాక" (KJV) అంటు పౌలు ప్రత్యుత్తరం యిస్తున్నాడు. పౌలు ఈ విధంగా ఎందుకు అనకూడదు అని,

> క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో పాలుపొందుటకై ఆయతో కూడ పాతిపెట్టబడితిమి (3, 4 వచనాలు).

యేసు మనకొరకు మరణించటమే కాదు, బాప్తిస్మం ద్వారా ఆయన మరణంలో మనం కూడ పాలిభాగస్థులమైవున్నాము. మరియు ఆయనలాగా మరణంనుండి తిరిగిలేవచ్చు అని కూడ ఎదురు చూద్దాం. హెబ్రీయులకు 9:11-14 ఈ విషయంలో అదే ఆలోచనను మనకు అందిస్తుంది:

> అయితే క్రీస్తు రాబోవుచున్న మేలులవిషయమై ప్రధానయాజకుడుగా వచ్చి, తానే నిత్యమైన విమోచన సంపాదించి, హస్తకృతము కానిది, అనగా ఈ సృష్టి సంబంధము కానిదియు, మరి ఘనమైనదియు, పరిపూర్ణమైనదియునైన గుడారముద్వారా, మేకల యొక్కయు కోడెల యొక్కయు రక్తముతో కాక, తన స్వరక్తముతో ఒక్కసారే పరిశుద్ధస్థలములో ప్రవేశించెను. ఏలయనగా మేకలయొక్కయు, ఎడ్లయొక్కయు రక్తమును మైలపడిన వారిమీద ఆవుదూడ బూడిదె చల్లుటయు, శరీరశుద్ధి కలుగునట్లు వారిని పరశుద్ధపరచినయెడల, నిత్యుడగు ఆత్మ ద్వారా తన్ను తాను దేవునికి నిర్దోషినిగా అర్పించుకొనిన క్రీస్తుయొక్క రక్తము, నిర్జీవక్రియలను విడిచి జీవముగల దేవుని సేవించుటకు మీ మనస్సాక్షిని ఎంతో యెక్కువగా శుద్ధిచేయును.

**మన కొరకు ఒక మాదిరిని ఉంచుటయే**

యేసు యొక్క మరణానికి మరొక కారణం మన ముందు ఒక మార్గదర్శకత్వాన్ని ఉంచడం, మంచి చేస్తున్నా శ్రమలు ఎదుర్కోవడం అనేదే. మనం ఒక తప్పు చేయటంవలన శిక్షించబడడం లేదు. అనేకసార్లు మంచిచేసి ప్రజలవలన శిక్షపొందటం, శ్రమపడటం మనం చూస్తున్నాం. యిది యేసు యొక్క మరణానికి ప్రధానమైన కారణం కాదు, అయితే, యిది ఆయన శిష్యులకు ఒక మార్గదర్శకంగా ఉంది. ఎందుకంటే, వారు లోకంలో అవిశ్వాసులైన ప్రజలవల్ల అనేక శ్రమలు ఎదుర్కొన్నారు కాబట్టి. ఈ రోజున కూడ ప్రజలకు గొప్ప ఉదాహరణ గావుంటుంది. పౌలు యిలా వ్రాస్తున్నాడు,

> ... క్రీస్తుకూడ మీకొరకు బాధపడి, మీరు తన అడుగుజాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచిపోయెను. ఆయన పాపముచేయలేదు; ఆయన నోటను ఏ కపటమును కనబడలేదు. ఆయన దూషింపబడియు బదులు దూషింపలేదు; ఆయన శ్రమపెట్ట బడియు బెదిరింపక, న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి తన్ను తాను అప్పగించుకొనెను. మనము పాపముల విషయమై చనిపోయి, నీతివిషయమై జీవించునట్లు, ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రానుమీద మోసికొనెను (1 పేతురు 2:21–24).

క్రొత్త నిబంధన యేసు యొక్క మరణానికి మరికొన్ని వేదాంతపరమైన కారణాలను వ్యక్తంచేస్తుంది, కాని యిదంతా కూడ ఆది క్రైస్తవ సంఘం యొక్క ఆలోచన సరళలపై ప్రభావాన్ని చూపించుటకు యివి చాలును. యివన్నికూడ విశ్వాసుల యొక్క భావాలను, తలంపులను తప్పుగా గుర్తించవలసివున్నది. ఎందుకంటే యేసు ఎందుకు మరణించాడు, యేసు ఏమి చేశాడు అనే విషయాలు విశ్వాసుల మనస్సుకు తోచినవి మాత్రమే కావు. అవన్ని కూడ ఆయన స్వంత మాటల్లోనే ఉన్నాయి: "దీనిలోనిది మీరందరు త్రాగుడి. ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకులకొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము" (మత్తయి 26:28). ఈ మాటలు యేసు యొక్క అంతం ఏదోకారణం లేని అంతము కాదు. మతపరమైన జోతీతేవారీని జీలట్స్‌లను కలవర పెట్టుటకు కాదు, అంతే గాక అదివొక అనేకుల కొరకు క్రయధనముగా ఆయన జీవితాన్ని అర్పించిన వాని యొక్క జీవిత కథ.

---

సూచనలు

[1]Josephus *Wars* 2.9.2-3; *Antiquities* 18.3.1. [2]"Anti-Semitic" అనేది సామాన్య పదం, కానీ "Semitic" అనే పదమును అనేక యూదులు అగౌరవ పరచునట్టిదిగా భావించారు. తక్కువ గాయపరచేదిగా, "anti-Jewish" అనే పదం వాడదగినది. [3]Josephus *Wars* 2.466; 5.109-10; 6.71-79, 251-53.